www.hamsakalam.com

PRGI TGTEL/26/A3129

# హంస కలం వార్త

సంచలన తెలుగు దినపత్రిక

HAMSAKALAM VARTHA





మేడ్చల్ మల్కాజిగిరి | సెప్టెంబర్ 24 గురువారం 2026 | సంపుటి : 1 | సంచిక : 126 | పేజీలు : 8 | వెల రూ. 4.00/- | ఎడిటర్ : వడ్ల మధుసూదన్ చారి

MEDCHAL ,MALKAJGIRI | THURSDAY SEPTEMBER 24 2026 | VOL:1 | ISSUE: 126 | PAGES:8 | Rs. 4:00 | EDITOR:VADLA. Madhusudan chary





**హైదరాబాద్, సెప్టెంబర్ 23:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం తీపికబురు అందించింది. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కరవు భత్యం (డీఏ) విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో బుధవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమావేశమై ఉద్యోగుల సమస్యలు, డిమాండ్లపై చర్చించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న రెండు డీఏల విడుదలకు ప్రభుత్వం అంగీకారం తెలిపింది. ఉద్యోగ సంఘాలు చాలాకాలంగా డీఏల విడుదల కోసం ప్రభుత్వాన్ని కోరుతున్న నేపథ్యంలో తాజా నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది. పెరుగుతున్న జీవన వ్యయానికి అనుగుణంగా డీఏను సకాలంలో విడుదల చేయాలని ఉద్యోగ సంఘాలు గతంలో పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాయి. ఈ క్రమంలో ప్రభుత్వం రెండు డీఏలను విడుదల చేసేందుకు అంగీకరించడం

(మిగతా 2వ పేజీలో..)

## సీఈసీకి తెలిసే రిగ్గింగ్ జరిగితే...!: ఎన్నికల కమిషన్‌పై ప్రియాంక గాంధీ తీవ్ర వ్యాఖ్యలు

**ఎన్నికల రిగ్గింగ్ గురించి తెలిసి సీఈసీ అనుమతిస్తే దేశద్రోహమని వ్యాఖ్య**

**ఈసీలో అవకతవకలపై వస్తున్న కథనాలు అత్యంత తీవ్రమైనవని వ్యాఖ్య**

**ఈ ఘటనపై సరైన దర్యాప్తు జరిపి బాధ్యులను శిక్షించాలని డిమాండ్**

కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా కేంద్ర ఎన్నికల కమిషన్‌తో పాటు ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఎన్నికల్లో అవకతవకలు జరుగుతున్నాయని తెలిసి కూడా సీఈసీ వాటిని అనుమతించి ఉంటే, అటువంటి చర్య దేశద్రోహం కిందకే వస్తుందని ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బుధవారం తన వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని నీలంబూరులో విలేకరులతో మాట్లాడిన సందర్భంగా ప్రియాంక ఈ

(మిగతా 2వ పేజీలో..)



## తెలంగాణకు కర్ణాటక సీఎం గుడ్ న్యూస్... జూరాలకు నీటి విడుదలకు ఓకే

**జూరాల ప్రాజెక్టుకు నీటిని విడుదల చేసేందుకు కర్ణాటక అంగీకారం**

**విడతల వారీగా 3 టీఎంసీలు ఇచ్చేందుకు సీఎం డీకే శివకుమార్ సుముఖత**

**బెంగళూరులో కర్ణాటక సీఎంతో తెలంగాణ మంత్రుల బృందం భేటీ**

**జూరాల కింద రైతుల ఇబ్బందులను వివరించిన మంత్రులు జూపల్లి, శ్రీహరి**



తెలంగాణలోని జూరాల ప్రాజెక్టుకు నీటిని విడుదల చేసేందుకు

(మిగతా 2వ పేజీలో..)

## రైతుల పోరాటంతోనే ప్రభుత్వం దిగొచ్చింది: జూరాల నీటి విడుదలపై కేటీఆర్

**జూరాల కుడి, ఎడమ కాలువలకు నీటిని విడుదల చేసిన ప్రభుత్వం**

**పోరాడితే పోయేదేమీ లేదు, బానిస సంకెళ్లు తప్ప అన్న కేటీఆర్**

**రైతుల ఉద్యమ ఒత్తిడి వల్లే ప్రభుత్వం దిగొచ్చిందని వ్యాఖ్య**



జూరాల ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలకు అధికారులు

(మిగతా 2వ పేజీలో..)

## భారీ వర్షానికి దెబ్బతిన్న చార్మినార్.. ఊడిపడిన ప్లాస్టరింగ్

**హైదరాబాద్‌లో భారీ వర్షాల కారణంగా చార్మినార్‌కు స్వల్ప నష్టం**

**లాడ్ బజార్ వైపు ఉన్న మినార్ ప్లాస్టరింగ్ పెచ్చులు ఊడిపడిన వైనం**

**మరమ్మతుల కోసం ఇప్పటికే టెండర్ ప్రక్రియలో ఉందని ఏఎస్ఐ వెల్లడి**

**శనివారం వరకు భారీ వర్ష సూచనతో అప్రమత్తమైన అధికారులు**

భాగ్యనగరంలో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో చారిత్రక కట్టడం చార్మినార్ స్వల్పంగా దెబ్బతింది. మంగళవారం రాత్రి పాతబస్తీలో సుమారు అరగంట పాటు కురిసిన కుండపోత వానకు

(మిగతా 2వ పేజీలో..)



## రేవంత్ రెడ్డికి నెల రోజుల డెడ్ లైన్ విధించిన కవిత

**ఆదిలాబాద్ రిమ్స్ ప్రమాదానికి ప్రభుత్వమే కారణమన్న కవిత**

**ఐదుగురు పిల్లలు ప్రాణాలు కోల్పోతే రేవంత్ కు పరామర్శించే సమయం కూడా లేకపోయిందని మండిపాటు**

**నెల రోజుల్లోగా ప్రభుత్వ ఆసుపత్రులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని హెచ్చరిక**




ఆదిలాబాద్ రిమ్స్

(మిగతా 2వ పేజీలో..)

హంస కలం వార్త

## తెలంగాణకు కర్ణాటక సీఎం గుడ్ న్యూస్... జూరాలకు నీటి విడుదలకు ఓకే

(మొదటి పేజీ తరువాయి)

కర్ణాటక ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. విడతల వారీగా 3 టీఎంసీల నీటిని ఇచ్చేందుకు అంగీకారం తెలిపింది. ఈ నిర్ణయంతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రైతులకు భారీ ఊరట లభించినట్లయింది. ఈ మేరకు బుధవారం తెలంగాణ మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి నేతృత్వంలోని ప్రజాప్రతినిధుల బృందం బెంగళూరులో కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో సమావేశమైంది. జూరాల ప్రాజెక్టు కింద నీటి అవసరాలను, వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులను వారు ఆయనకు వివరించారు. తెలంగాణ మంత్రుల విజ్ఞప్తిని పరిశీలించిన డీకే శివకుమార్, అధికారులతో చర్చించిన అనంతరం జూరాలకు నీటిని విడుదల చేసేందుకు అంగీకరించారు. దీంతో జూరాల ఆయకట్టు కింద ఎండిపోతున్న పంటలకు జీవం పోసినట్లయింది. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తికి కర్ణాటక సానుకూలంగా స్పందించడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రైతుల పోరాటంతోనే ప్రభుత్వం దిగొచ్చింది: జూరాల నీటి విడుదలపై కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

నీటిని విడుదల చేసిన పరిణామంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. "పోరాడితే పోయేదేమీ లేదు.. బానిస సంకెళ్లు తప్ప" అనే ప్రసిద్ధ నినాదాన్ని గుర్తుచేస్తూ... తమ హక్కుల సాధన కోసం రోడ్డెక్కిన పాలమూరు అన్నదాతల పోరాట పటిమ గొప్పదని కొనియాడుతూ సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేశారు. కాలువలకు నీరు అందక పంట పొలాలు ఎండిపోతున్న విపత్కర పరిస్థితుల్లో రైతులు చేసిన సమరశీల పోరాటం అత్యంత స్ఫూర్తిదాయకమని అభివర్ణించారు.రైతాంగ సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఈ ప్రభుత్వాన్ని రైతులు ముల్లుగర్రతో తట్టి నిద్రలేపి, నీటిని విడుదల చేసేలా పరుగులు పెట్టించారని కేటీఆర్ ప్రశంసించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ నిర్బంధాలను సైతం ఎదుర్కొని రైతులకు అండగా నిలిచిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం ప్రశ్నించడం, తెలంగాణ ప్రజల కనీస అవసరాలను తీర్చేలా ఈ ప్రభుత్వాన్ని పరుగులు పెట్టించడమే రాబోయే కాలంలో బీఆర్ఎస్ ప్రధాన కర్తవ్యమని స్పష్టం చేశారు. రైతుల ఉద్యమ ఒత్తిడి వల్లే ప్రభుత్వం ఎట్టకేలకు దిగొచ్చి నీటిని విడుదల చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు.

## రేవంత్ రెడ్డికి నెల రోజుల డెడ్ లైన్ విధించిన కవిత

(మొదటి పేజీ తరువాయి)

ఆసుపత్రిలోని స్పెషల్ న్యూబోర్న్ కేర్ యూనిట్ లో చోటుచేసుకున్న ఏసీ పేలుడు ఘోర ప్రమాదానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని, ఈ ఘటనలో ఐదుగురు పసికందులు మరణించడం అత్యంత ఆవేదన కలిగిస్తోందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడి ఆదిలాబాద్‌లోని సురక్ష చిల్డ్రన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను, వారి తల్లిదండ్రులను నేడు ఆమె పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కవిత... ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకున్నానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐదుగురు గిరిజన, మైనార్టీ పసిపిల్లలు ప్రాణాలు కోల్పోతే కనీసం వచ్చి పరామర్శించే సమయం కూడా కేటాయించకపోవడం దారుణమన్నారు. వైఫల్యాలను ఎండగడుతూ, సీఎంకు నెల రోజుల గడువు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ వ్యవధిలోగా ప్రభుత్వ ఆసుపత్రుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, గిరిజన గూడేలకు రహదారి సదుపాయాలు కల్పించాలని, కేంద్ర నిధుల వివరాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రులకు నిధులు కేటాయించకపోతే ఆదివాసీలతో కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 'ఘెరావ్' చేపడతామని హెచ్చరించారు. రిమ్స్‌లో 150 ఏసీలు ఉన్నా ఒక్క మెకానిక్ కూడా లేకపోవడం, హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో రూ.500 కోట్ల ఆరోగ్యశ్రీ బకాయిలు పెండింగ్‌లో ఉండటం వైద్యారోగ్య రంగంపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని దుయ్యబట్టారు.

## భారీ వర్షానికి దెబ్బతిన్న చార్మినార్.. ఊడిపడిన ప్లాస్టరింగ్

(మొదటి పేజీ తరువాయి)



లాడ్ బజార్ వైపు ఉన్న మినార్ ప్లాస్టరింగ్ పెచ్చులు ఊడి కిందపడ్డాయి. ఈ ఘటన జరిగిన సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో తృటిలో ప్రమాదం తప్పింది.సమాచారం అందుకున్న చార్మినార్ భద్రతా సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, కిందపడిన ప్లాస్టరింగ్ శకలాలను తొలగించారు. మంగళవారం సాయంత్రం నగరంలో 37.3 మి.మీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ భారీ వర్షం కారణంగానే మినార్ ప్లాస్టరింగ్ ఊడిపడి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు.ఈ ఘటనపై భారత పురావస్తు శాఖ (ఏఎస్ఐ) అధికారులు స్పందించారు. ఎడమవైపు మినార్ కింద ఉన్న గోడ వెలుపలి భాగం కొంత బలహీనపడటంతో భారీ వర్షానికి ప్లాస్టరింగ్ రాలిపోయిందని వారు తెలిపారు. దెబ్బతిన్న భాగానికి మరమ్మతులు నిర్వహించేందుకు ఇప్పటికే టెండర్ ప్రక్రియ కొనసాగుతోందని, వీలైనంత త్వరగా పనులు ప్రారంభించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వివరించారు. ఇదిలా ఉండగా, రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాల్లో అత్యధికంగా సంగారెడ్డిలో 82.8 మి.మీ వర్షపాతం నమోదైంది. మరోవైపు, ఈ నెల 26వ తేదీ శనివారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో చార్మినార్‌తో పాటు ఇతర చారిత్రక కట్టడాల వద్ద అప్రమత్తంగా ఉండాలని అధికారులు నిర్ణయించారు.

# తెలంగాణ ఉద్యోగులకు గుడ్‌న్యూస్.. రెండు డీఏలకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగులకు కొంత ఊరటనిచ్చే అంశంగా మారింది.

అక్టోబర్ జీతంతో తొలి డీఏ

ప్రభుత్వం ఆమోదించిన రెండు డీఏల్లో మొదటి డీఏను అక్టోబర్ నెల జీతంతో కలిపి చెల్లించేందుకు నిర్ణయించినట్లు సమావేశంలో స్పష్టత వచ్చింది. దీంతో చాలాకాలంగా డీఏ కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులు, పెన్షనర్లకు ఆర్థికంగా కొంత ప్రయోజనం లభించనుంది.అక్టోబర్ జీతంతోనే తొలి డీఏ అందుబాటులోకి రానుండటంతో ఉద్యోగ వర్గాల్లో సానుకూల స్పందన వ్యక్తమవుతోంది. అయితే డీఏ శాతం, బకాయిల చెల్లింపు విధానం, అమలుకు సంబంధించిన పూర్తి ఉత్తర్వులు వెలువడిన తర్వాతే ఉద్యోగులకు లభించే ఖచ్చితమైన ఆర్థిక ప్రయోజనంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

ఉగాది సందర్భంగా రెండో డీఏ

రెండో డీఏను ఉగాది పండుగ సందర్భంగా విడుదల చేయడానికి ప్రభుత్వం అంగీకరించింది. అంటే ఉద్యోగులకు రెండు విడతల్లో డీఏ ప్రయోజనం అందనుంది. ఒక డీఏను అక్టోబర్ జీతంతో చెల్లించగా.. మరో డీఏను ఉగాది సమయంలో విడుదల చేయడం ద్వారా పెండింగ్‌లో ఉన్న డీఏలను దశలవారీగా పరిష్కరించే దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.చాలాకాలంగా డీఏలు పెండింగ్‌లో ఉండటంతో ఉద్యోగ సంఘాలు ఈ అంశాన్ని ప్రధాన డిమాండ్‌గా ముందుకు తీసుకెళ్లాయి. తాజా సమావేశంలో ప్రభుత్వం రెండు డీఏలకు అంగీకరించడంతో ఈ అంశంపై కొంతకాలంగా కొనసాగుతున్న అనిశ్చితికి తెరపడినట్లయింది.

పీఆర్సీపై మాత్రం స్పష్టత కరువు

మరోవైపు ఉద్యోగులు ప్రధానంగా కోరుతున్న పే రివిజన్ కమిషన్ (పీఆర్సీ) అంశంపై ప్రభుత్వం ఎలాంటి స్పష్టమైన నిర్ణయం ప్రకటించలేదు. డీఏలతో పాటు పీఆర్సీని కూడా అమలు చేయాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. ఉద్యోగుల వేతన సవరణకు సంబంధించిన పీఆర్సీపై ప్రభుత్వం ఎప్పుడు నిర్ణయం తీసుకుంటుందనే అంశం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. డీఏల విడుదలకు ప్రభుత్వం అంగీకరించినప్పటికీ.. పీఆర్సీపై నిర్ణయం వాయిదా పడటంతో ఉద్యోగ సంఘాల తదుపరి కార్యాచరణపై ఆసక్తి నెలకొంది. పీఆర్సీపై ప్రభుత్వం త్వరలోనే స్పష్టత ఇస్తుందా? ఉద్యోగ సంఘాలతో మరోసారి చర్చలు నిర్వహిస్తుందా? అనే అంశాలపై ఉద్యోగ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

ఉద్యోగ సంఘాల డిమాండ్లపై చర్చ

సీఎస్‌తో జరిగిన సమావేశంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తమ ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. డీఏలు, పీఆర్సీతో పాటు ఉద్యోగులకు సంబంధించిన ఇతర సమస్యలపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయాన్ని ఉద్యోగ సంఘాలు ఎలా స్వీకరిస్తాయన్నది కూడా ప్రాధాన్యం సంతరించుకుంది.డీఏల విషయంలో నిర్ణయం వెలువడటంతో ఉద్యోగులపై కొంతకాలంగా ఉన్న ఆర్థిక ఒత్తిడి తగ్గే అవకాశం ఉంది. అయితే పూర్తి ప్రయోజనం ఎప్పుడు, ఏ విధంగా అందుతుంది అన్నది ప్రభుత్వం జారీ చేసే అధికారిక ఉత్తర్వుల ద్వారా మరింత స్పష్టమవుతుంది. రెండు డీఏలకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో ఉద్యోగుల్లో కొంత ఊరట కనిపిస్తున్నప్పటికీ.. పీఆర్సీపై నిర్ణయం కోసం వారి ఎదురుచూపులు మాత్రం కొనసాగనున్నాయి.

## సీఈసీకి తెలిసే రిగ్గింగ్ జరిగితే...!: ఎన్నికల కమిషన్‌పై ప్రియాంక గాంధీ తీవ్ర వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

వ్యాఖ్యలు చేశారు.ఎన్నికల కమిషన్ (ఈసీ) పనితీరులో అక్రమాలు చోటుచేసుకున్నాయని, కమిషనర్ల మధ్య విభేదాలు ఉన్నాయని వెలువడిన మీడియా కథనాలపై ఆమె స్పందించారు. ఈ పరిణామాలు ప్రజాస్వామ్యానికి "అత్యంత ప్రమాదకరం" అని ఆమె అభివర్ణించారు. ఈ వ్యవహారంపై నిష్పక్షపాత విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) సందర్భంగా పేర్ల తొలగింపు సహా పలు ఇతర అంశాలపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి అసమ్మతి వ్యక్తం చేశారన్న కథనాలను ఈ సందర్భంగా ఆమె ప్రస్తావించారు. మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాల్లో లక్షలాది మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి అక్రమంగా తొలగించారని గత కొంతకాలంగా వస్తున్న ఆరోపణలను ఆమె గుర్తుచేశారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా జరగకపోతే లేదా ఈసీయే అక్రమాలకు సహకరిస్తే, అది ప్రజాస్వామ్యంపై జరిగిన గొడ్డలిపెట్టుగా పరిగణించాల్సి ఉంటుందని అన్నారు. అయితే, ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగానే తీసుకున్నామని ఎన్నికల కమిషన్ ఇదివరకే స్పష్టం చేయడం గమనార్హం.

## బెంగాల్‌లో మళ్లీ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించండి.. సీఈసీపై విమర్శల నేపథ్యంలో మమత డిమాండ్

**పాత ఓటర్ల జాబితాతో బెంగాల్‌లో మళ్లీ ఎన్నికలు జరపాలని మమత డిమాండ్**

**సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను అరెస్టు చేయాలని మమత వ్యాఖ్య**

**దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని మమత ప్రకటన**

**30 లక్షల ఓటర్ల పేర్లు తొలగించారని అభిషేక్ ఆరోపణ**

**ఇద్దరు ఈసీలు 'సర్'పై అభ్యంతరాలు తెలిపినట్లు వార్తల నేపథ్యంలో వ్యాఖ్యలు**

పశ్చిమ బెంగాల్‌లో మరోసారి రాజకీయ వేడి రాజుకుంది. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్) వివాదం మరోసారి ముదురుతోంది. 'సర్' సహా ఓటర్ల తొలగింపు, చేర్పు వంటి కీలక నిర్ణయాలపై ఎన్నికల సంఘం కమిషనర్లు అభ్యంతరం వ్యక్తం చేశారన్న వార్తలు దీనికి ఆజ్యం పోశాయి. ఈ నేపథ్యంలో మాజీ సీఎం మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. పాత ఓటర్ల జాబితాతో బెంగాల్‌లో మరోసారి అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను అరెస్ట్ చేయాలని కోరారు. జ్ఞానేశ్ కుమార్ సీఈసీగా ఉన్నంతకాలం దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని ప్రకటించారు. ఈ అంశంపై ఇండియా కూటమి భాగస్వామ్యాలతో చర్చించామన్నారు. త్వరలో సమావేశం అవుతామని తెలిపారు. టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ కూడా ఎన్నికల సంఘంపై తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీకి ప్రయోజనం చేకూర్చేందుకు బెంగాల్ ఓటర్ల జాబితా నుంచి 30 లక్షల పేర్లను ఉద్దేశపూర్వకంగా తొలగించారని ఆరోపించారు. హర్యానా, బీహార్‌లోనూ ఇలాంటి చర్యలు జరిగాయని అన్నారు. జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించి, ఎన్నికల సంఘం వ్యవహారాలపై కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు.అయితే ఎన్నికల సంఘం ఈ ఆరోపణలను ఖండించింది. 'సర్' సహా అన్ని కీలక నిర్ణయాలు ముగ్గురు ఎన్నికల కమిషనర్ల ఏకగ్రీవ ఆమోదంతోనే తీసుకున్నామని స్పష్టం చేసింది. అధికారులు చర్చల సమయంలో వివిధ అభిప్రాయాలు, సూచనలు ఇవ్వడం సాధారణ పరిపాలనా ప్రక్రియలో భాగమేనని తెలిపింది. ఓటర్ల హక్కులను కాపాడేందుకే ఈ ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొంది.



హంస కలం వార్త



# సముద్ర గర్భంలో ద్వారక.. శ్రీకృష్ణుడి మహానగరానికి ఏమైంది?




**పురాణాల్లో ఒక కథ.. సముద్ర గర్భంలో లభించిన నిర్మాణాలు మరో ఆధారం.. ద్వారక మునకపై శాస్త్రవేత్తల పరిశోధనలు కొనసాగుతున్నాయి**

( సెప్టెంబర్-23 హంస కలంవార్త ) ఎడిటర్ ప్రత్యేక కథనం

భారతీయ సంస్కృతిలో శ్రీకృష్ణుడి పేరు వినగానే ముందుగా గుర్తుకు వచ్చే పవిత్ర నగరాల్లో ద్వారక ఒకటి. శ్రీకృష్ణుడు మథుర నుంచి యాదవులను తీసుకుని పశ్చిమ తీర ప్రాంతానికి వెళ్లి ద్వారకను రాజధానిగా నిర్మించాడని పురాణాలు, ఇతిహాస సంప్రదాయాలు చెబుతున్నాయి. అనంతరం శ్రీకృష్ణుడి భౌతిక అవతార పరిసమాప్తి తరువాత ద్వారక సముద్రంలో కలిసిపోయిందనే కథ మహాభారతంలోని మౌసల పర్వంలో కనిపిస్తుంది.అయితే అసలు ప్రశ్న ఏమిటంటే.. ద్వారక నిజంగానే సముద్రంలో ఉందా? సముద్రం అంత ఎత్తులో ఉన్న నగరాన్ని ఎలా ముంచేసింది? శ్రీకృష్ణుడు ద్వారకను ఎందుకు నిర్మించాడు? ప్రస్తుతం సముద్ర గర్భంలో కనిపిస్తున్న నిర్మాణాలు శ్రీకృష్ణుడి ద్వారకవేనా?

ఈ ప్రశ్నలకు పురాణ విశ్వాసాలు, పురావస్తు పరిశోధనలు రెండింటినీ వేరు చేసి పరిశీలిస్తే ఆసక్తికరమైన విషయాలు బయటపడతాయి.

శ్రీకృష్ణుడు ఎందుకు ద్వారకకు వెళ్లాడు?

పురాణ, ఇతిహాస సంప్రదాయం ప్రకారం శ్రీకృష్ణుడు మథురలో ఉన్న సమయంలో మగధరాజు జరాసంధుడు పలుమార్లు యాదవులపై దాడులు చేశాడు. మథురపై వరుస దాడుల కారణంగా ప్రజలకు రక్షణ కల్పించేందుకు కృష్ణుడు పశ్చిమ తీర ప్రాంతానికి వెళ్లాలని నిర్ణయించుకున్నాడని కథనం.

సముద్ర తీర ప్రాంతంలో కొత్త నగరాన్ని నిర్మించి యాదవులకు సురక్షితమైన రాజధానిని ఏర్పాటు చేశాడని పురాణాలు చెబుతున్నాయి. ఈ నగరమే ద్వారక.

కొన్ని పురాణ సంప్రదాయాల్లో సముద్రుడి నుంచి భూమిని పొంది, విశ్వకర్మ సహాయంతో అద్భుతమైన నగరాన్ని నిర్మించారని వర్ణన ఉంది. అందుకే ద్వారకను సాధారణ నగరంగా కాకుండా అత్యంత వైభవంగా నిర్మించిన సముద్రతీర రాజధానిగా భారతీయ సంప్రదాయం గుర్తిస్తుంది.

శ్రీకృష్ణుడి జన్మ ఉద్దేశం ఏమిటి?

హిందూ సంప్రదాయం ప్రకారం శ్రీకృష్ణుడు విష్ణువు అవతారంగా భావించబడతాడు. భూమిపై అధర్మం పెరిగినప్పుడు ధర్మాన్ని స్థాపించేందుకు అవతరించాడనే విశ్వాసం ఉంది.

కంసుని దురాగతాల నుంచి ప్రజలకు విముక్తి కల్పించడం, ధర్మాన్ని రక్షించడం, యాదవ సమాజానికి నాయకత్వం వహించడం, చివరకు మహాభారత కాలంలో ధర్మపక్షానికి మార్గదర్శకత్వం చేయడం శ్రీకృష్ణుడి జీవితంలోని ప్రధాన ఘట్టాలుగా భక్తి సంప్రదాయం



చెబుతుంది.

భగవద్గీతలో శ్రీకృష్ణుడు ధర్మ స్థాపనను తన అవతార లక్ష్యంతో అనుసంధానిస్తాడు. అందువల్ల శ్రీకృష్ణుడి జీవితాన్ని కేవలం ఒక రాజు జీవితంగా కాకుండా ధర్మం, కర్తవ్యం, నీతి, ఆధ్యాత్మికతలకు సంబంధించిన ఆదర్శంగా భారతీయ సంప్రదాయం చూస్తుంది.

అసలు ద్వారక సముద్రంలో మునిగిందా?

ఇక్కడే అత్యంత ఆసక్తికరమైన విషయం ఉంది.మహాభారతంలోని మౌసల పర్వం ప్రకారం యాదవ వంశంలో ఘోరమైన సంఘర్షణలు జరిగిన తరువాత శ్రీకృష్ణుడు భౌతిక లోకాన్ని విడిచిపెట్టాడు. అనంతరం అర్జునుడు ద్వారక నుంచి ప్రజలను తరలించే ఏర్పాట్లు చేశాడు. ద్వారకను త్వరలో సముద్రం ముంచెత్తుతుందని చెప్పిన తరువాత ప్రజలు నగరాన్ని విడిచి వెళ్లినట్లు మహాభారత కథనం వివరిస్తుంది.ప్రజలు నగరం నుంచి బయటకు వెళ్లిన తరువాత సముద్రం ద్వారకలోకి ప్రవేశించి నగరాన్ని తన నీటితో కప్పేసిందని మౌసల పర్వం చెబుతోంది. ?అంటే ద్వారక సముద్రంలో మునిగిపోయిందనే భావన కేవలం ఆధునిక కాలంలో పుట్టిన



కథ కాదు; మహాభారతంలోని ప్రాచీన సాహిత్య సంప్రదాయంలోనే ఈ సంఘటనకు ప్రస్తావన ఉంది.

అయితే సముద్రం అంత ఎత్తులో ఉన్న నగరాన్ని ఎలా ముంచింది?

ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న.

ఒక నగరం ఒక్కసారిగా ఒక పెద్ద గుంతలో పడిపోయినట్లుగా ద్వారక సముద్రంలోకి వెళ్లిపోయిందని శాస్త్రీయంగా నిర్ధారించబడలేదు.తీరప్రాంత భూభాగ మార్పులు, సముద్ర మట్టం పెరుగుదల, తీరక్షయం వంటి సహజ ప్రక్రియలు కాలక్రమేణా సముద్రతీర ప్రాంతాల్లోని నిర్మాణాలను నీటిలోకి తీసుకెళ్లగలవు.

జాతీయ సముద్ర శాస్త్ర సంస్థకు చెందిన పరిశోధనల్లో ద్వారక సముద్రతీర ప్రాంతంలోని నీటిలో నిర్మాణ అవశేషాలు, రాతి నంగర్లు తదితరాలు గుర్తించబడ్డాయి. ఒక పరిశోధన ప్రకారం తీరక్షయం ద్వారకలోని నీటిలో ఉన్న నిర్మాణాల నాశనానికి ప్రధాన సహజ కారణంగా భావించబడింది. ?

ణతీం చీ×ూ అందువల్ల "ఒకే రోజులో భారీ అల వచ్చి మొత్తం ద్వారకను ముంచేసింది" అని శాస్త్రీయంగా ఖచ్చితంగా చెప్పడానికి ప్రస్తుతం తగిన ఆధారం లేదు.అలాగే మహాభారతంలోని సముద్ర ముంపు వర్ణనను ఆధునిక భూగర్భ శాస్త్ర కారణంతో పూర్తిగా సమానం చేయడం కూడా సరైంది కాదు.

సముద్ర గర్భంలో నిజంగా ఏమి దొరికింది?

ద్వారక తీరంలో సముద్ర పురావస్తు పరిశోధనలు దశాబ్దాలుగా జరుగుతున్నాయి.

సముద్రంలో రాతి నిర్మాణాలు, గోడల వంటి అవశేషాలు, రాతి నంగర్లు, ఇతర పురావస్తు వస్తువులు గుర్తించినట్లు సముద్ర పురావస్తు పరిశోధనా సంస్థల నివేదికలు పేర్కొంటున్నాయి. ?

ప్రత్యేకంగా ద్వారక సముద్ర జలాల్లో రాతి నంగర్లు పెద్ద సంఖ్యలో లభించాయి. కొన్ని పరిశోధనల్లో 10 నుంచి 14 మీటర్ల లోతులో రాతి నంగర్లు గుర్తించినట్లు నమోదైంది. అయితే వాటి కాల నిర్ణయంపై కూడా పరిశోధకుల మధ్య చర్చ ఉంది. ?దీనివల్ల ఒక విషయం మాత్రం స్పష్టమవుతోంది.ద్వారక తీర ప్రాంతం ప్రాచీన కాలం నుంచి సముద్ర వాణిజ్యానికి సంబంధించిన ముఖ్యమైన ప్రాంతంగా ఉండే అవకాశం బలంగా కనిపిస్తోంది.అయితే సముద్రంలో



కనిపిస్తున్నది శ్రీకృష్ణుడి ద్వారకేనా?

ఇక్కడ వార్తలో తప్పకుండా జాగ్రత్తగా రాయాల్సిన అంశం ఇదే.సముద్ర గర్భంలో పురాతన నిర్మాణాలు ఉన్నాయని పురావస్తు పరిశోధనలు చూపిస్తున్నాయి. కానీ "సముద్రంలో కనిపించిన ప్రతి రాతి నిర్మాణం శ్రీకృష్ణుడు నిర్మించిన ద్వారకే" అని శాస్త్రీయంగా తుది నిర్ధారణ కాలేదు.కొన్ని పాత సముద్ర పురావస్తు పరిశోధనలు ఈ అవశేషాలను ప్రాచీన ద్వారకతో అనుసంధానించే వాదనలను ప్రతిపాదించాయి. అయితే ఇతర పరిశోధనలు వాటి కాల నిర్ణయం, నిర్మాణాల స్వభావం, వివిధ కాలాల్లో అదే ప్రాంతం ఓడరేవుగా ఉపయోగించబడిన అంశాలపై జాగ్రత్త అవసరమని సూచిస్తున్నాయి. ?

అందువల్ల "శ్రీకృష్ణుడి ద్వారక 100 శాతం ఇదే" అని తుది తీర్పు ఇవ్వడం కంటే, "ద్వారక తీరంలో పురాతన మునిగిన నిర్మాణాలు ఉన్నాయని పురావస్తు పరిశోధనలు నిర్ధారించాయి; అవి మహాభారతంలోని ద్వారకతో ఎంతవరకు సంబంధం కలిగి ఉన్నాయన్నది ఇంకా పరిశోధనలోనే ఉంది" అని రాయడం చారిత్రకంగా మరింత బాధ్యతాయుతమైనది.

ద్వారక ఎంత లోతులో ఉంది?



సముద్రంలో గుర్తించిన అన్ని నిర్మాణాలు ఒకే లోతులో లేవు.

పరిశోధనల్లో ద్వారక తీరానికి సమీపంలోని ప్రాంతాల్లో కొన్ని నిర్మాణాలు సుమారు కొన్ని మీటర్ల లోతు నుంచి 10 మీటర్లకు పైగా లోతులో ఉన్నట్లు నమోదైంది. ఒక సముద్ర పురావస్తు నివేదికలో ద్వారక వద్ద 3 నుంచి 12 మీటర్ల నీటి లోతులో విస్తృత ప్రాంతాన్ని పరిశీలించినట్లు పేర్కొన్నారు. ?

మరో పరిశోధనలో 10--14 మీటర్ల లోతులో రాతి నంగర్లు లభించినట్లు నమోదైంది. ?

అందువల్ల "మొత్తం ద్వారక నగరం ఒకే స్థాయిలో 10 లేదా 15 మీటర్ల లోతులో ఉంది" అని చెప్పడం సరైనది కాదు.ద్వారకపై పరిశోధనలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి ద్వారక చరిత్రను తెలుసుకోవాలనే ప్రయత్నం ఆగిపోలేదు. భారత పురావస్తు సర్వే సంస్థ ఆధ్వర్యంలోని నీటి అడుగు పురావస్తు విభాగం 2025లో ద్వారక, బేట్ ద్వారక ప్రాంతాల్లో కొత్త దశ సముద్ర పరిశోధనలను ప్రారంభించింది. గోమతి క్రీక్ సమీప ప్రాంతంలో కూడా పరిశోధనలు చేపట్టినట్లు భారత ప్రభుత్వ సమాచార సంస్థ వెల్లడించింది. ?

అంతేకాదు, 2026లో కూడా ద్వారక, బేట్ ద్వారక ప్రాంతాల్లో నీటి అడుగు సాంస్కృతిక వారసత్వంపై పరిశోధనలు కొనసాగుతున్నాయని కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ?

దీంతో ద్వారక రహస్యం పూర్తిగా ముగిసిన అధ్యాయం కాదని, ఇంకా శాస్త్రీయ పరిశోధనకు అవకాశం ఉన్న అంశమని స్పష్టమవుతోంది. ద్వారక మునకకు రెండు కోణాలుపురాణ సంప్రదాయం శ్రీకృష్ణుడి భౌతిక అవతార పరిసమాప్తి, యాదవ వంశ వినాశనం అనంతరం ద్వారకను సముద్రం ముంచేసిందని మహాభారతంలోని మౌసల పర్వం చెబుతుంది. ?

పురావస్తు--శాస్త్రీయ కోణం

ద్వారక సముద్రతీరంలో పురాతన నిర్మాణాలు, నౌకాశ్రయానికి సంబంధించిన అవశేషాలు, రాతి నంగర్లు తదితరాలు లభించాయి. తీరక్షయం, సముద్ర మట్టంలో మార్పులు వంటి సహజ ప్రక్రియలు తీరప్రాంత నిర్మాణాల మునకకు కారణమై ఉండవచ్చని పరిశోధనలు సూచిస్తున్నాయి. ?

ఇప్పటికీ సముద్రం చెబుతున్న ద్వారక కథ

నేటి గుజరాత్‌లోని ద్వారక పట్టణం శ్రీకృష్ణ భక్తులకు అత్యంత పవిత్రమైన క్షేత్రంగా ఉంది. అక్కడి ద్వారకాధీశ ఆలయం దేశంలోని ప్రముఖ తీర్థక్షేత్రాల్లో ఒకటి. సముద్రాన్ని ఆనుకుని ఉన్న ఈ ప్రాంతం ఒకవైపు భక్తి విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుండగా, మరోవైపు సముద్ర గర్భంలో దాగి ఉన్న పురాతన నిర్మాణాలు చరిత్రకారులు, పురావస్తు శాస్త్రవేత్తలకు ఇప్పటికీ ఎన్నో ప్రశ్నలు వేస్తున్నాయి.శ్రీకృష్ణుడి ద్వారక పురాణాల్లో మహానగరంగా నిలిచింది. సముద్ర గర్భంలో పురాతన మానవ నిర్మాణాల ఆనవాళ్లు ఉన్నాయన్నది పురావస్తు పరిశోధనల్లో నమోదైంది. అయితే ఆ అవశేషాలన్నీ మహాభారతంలోని శ్రీకృష్ణుడి ద్వారకేనని తుది శాస్త్రీయ నిర్ధారణ ఇంకా లేదు.అందుకే ద్వారక కథను "భక్తి విశ్వాసం -- ఇతిహాస వర్ణన -- పురావస్తు ఆధారాలు" అనే మూడు కోణాల్లో చూడటం సముచితం. సముద్రపు అలల కింద ఇంకా ఎన్ని చరిత్ర రహస్యాలు దాగి ఉన్నాయో.. భవిష్యత్తులో జరిగే పరిశోధనలు మరిన్ని ఆధారాలను వెలుగులోకి తీసుకురావాల్సి ఉంది.



హంస కలం వార్త

## ఎల్లమ్మబండ చౌరస్తా వద్ద ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం

**యూటర్న్ మూసివేతతో వాహనాల రాకపోకలకు మార్గం సుగమం**





**ఆల్విన్ కాలనీ: ( సెప్టెంబర్-23 హంస కలంవార్త )**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ చౌరస్తా నుంచి గృహ నిర్మాణ మండలి వైపు వెళ్లే ఉషాముల్లపూడి ప్రధాన రహదారిలో నిత్యం ఏర్పడుతున్న తీవ్రమైన ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభించింది. ఆల్విన్ కాలనీ రెండో దశ నుంచి శంషిగూడ వైపు వెళ్లే అధిక విద్యుత్ ప్రసరణ మార్గం వద్ద ఉన్న నాలుగు రోడ్ల కూడలిలో ఉదయం, సాయంత్రం వేళల్లో వాహనాల రద్దీ తీవ్రంగా ఉండటంతో ప్రజలు, ఉద్యోగులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రత్యేకంగా ఉదయం వేళల్లో ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు తమ గమ్యస్థానాలకు వెళ్లే సమయంలోనూ, సాయంత్రం వేళల్లో విధులు ముగించుకుని ఇళ్లకు తిరిగి వచ్చే సమయంలోనూ ఈ ప్రాంతంలో భారీగా వాహనాలు నిలిచిపోతున్నాయి. దీంతో వాహనదారులు చాలాసేపు రహదారిపైనే వేచి ఉండాల్సి వస్తుండటంతో పాటు, స్థానిక ప్రజలు కూడా తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.ఈ సమస్యను స్థానిక ప్రజలు ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల ఇబ్బందులను తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు.ఈ విషయంపై దొడ్ల వెంకటేష్ గౌడ్ శేరిలింగంపల్లి శాసనసభ్యులు, ప్రజా లెక్కల కమిటీ చైర్మన్ అరెకపూడి గాంధీతో చర్చించారు. అలాగే బాలానగర్ ట్రాఫిక్ పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావుతో మాట్లాడి, ఎల్లమ్మబండ చౌరస్తా నుంచి ఉషాముల్లపూడి ప్రధాన రహదారి వైపు ఏర్పడుతున్న వాహనాల రద్దీని తగ్గించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ప్రజల సమస్యపై వెంటనే స్పందించిన బాలానగర్ ట్రాఫిక్ పోలీసులు నాలుగు రోడ్ల కూడలి వద్ద వాహనాల రాకపోకలను పరిశీలించి, రద్దీకి ప్రధాన కారణంగా ఉన్న మలుపు మార్గాన్ని మూసివేసే చర్యలు చేపట్టారు. ఇందుకోసం సిమెంట్ దిమ్మెలను ఏర్పాటు చేసి మలుపు మార్గాన్ని మూసివేయడంతో వాహనాలు ఒకే క్రమబద్ధమైన మార్గంలో ముందుకు వెళ్లే పరిస్థితి ఏర్పడింది. దీంతో గతంలో మాదిరిగా వాహనాలు అడ్డదిడ్డంగా మలుపులు తిరగకుండా రాకపోకలు సజావుగా సాగుతున్నాయని స్థానికులు తెలిపారు.ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు తక్షణమే స్పందించి చర్యలు చేపట్టిన బాలానగర్ ట్రాఫిక్ పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావుకు దొడ్ల వెంకటేష్ గౌడ్ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రహదారిపై వాహనాల రాకపోకలు సాఫీగా సాగేందుకు తీసుకున్న చర్యలు అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.ప్రధాన రహదారులపై వాహనాల రద్దీని నియంత్రించడంతో పాటు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చోట్ల మరిన్ని చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం రద్దీ సమయాల్లో ట్రాఫిక్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, పోశెట్టి గౌడ్, లింగం, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాములు కుటుంబానికి రూ.2.50 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక సాయం

**మంజూరు పత్రాన్ని అందజేసిన శాసనసభ ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**(సెప్టెంబర్-23 హంస కలంవార్త)**

హైదరాబాద్: అత్యవసర వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండకు చెందిన రాములు కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.2,50,000 ఆర్థిక సహాయం మంజూరైంది. ఈ మేరకు మంజూరైన సహాయానికి సంబంధించిన పత్రాన్ని శాసనసభ ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.రాములు అత్యవసర వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఆర్థిక సహాయం అందించాలని దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తును పరిశీలించిన అనంతరం ప్రభుత్వం రూ.2.50 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో మంజూరు పత్రాన్ని ఆరెకపూడి గాంధీ బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య చికిత్సకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు వైద్య ఖర్చులను భరించలేని పరిస్థితుల్లో ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వైద్య సహాయం అందేలా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.అనారోగ్యంతో బాధపడుతున్న రాములు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, అవసరమైన వైద్య చికిత్సను కొనసాగించాలని సూచించారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయం వైద్య చికిత్సకు కొంత మేరకు అండగా నిలుస్తుందని తెలిపారు.ప్రభుత్వం అందించిన ఈ ఆర్థిక సహాయానికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబ పరిస్థితిని అర్థం చేసుకుని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.2.50 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేయడంలో సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతుల రాజేందర్ పటేల్, యాసిన్ భాయ్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన మహిళా నాయకులు





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 23 (హంస కలం వార్త):**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దూలపల్లి డివిజన్‌లో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దూలపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హనుమంత్ రెడ్డి చేతుల మీదుగా పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు.బీజేపీకి చెందిన మాజీ మహిళా మండల అధ్యక్షురాలు జి. స్వప్నతో పాటు గడ్డం గాయత్రి, మమత, రాధా తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరి అనంతరం మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ విభాగం అధ్యక్షులు ప్రసన్న కుమార్, కార్మిక విభాగం అధ్యక్షులు ఇల్లేష్ యాదవ్, కుత్బుల్లాపూర్ మండల ఉపాధ్యక్షులు శివాజీ, నాగరాజు, సాయి యాదవ్, బీసీ విభాగం డివిజన్ అధ్యక్షులు రామ్ యాదవ్, తిరుపతిరావు, సి.హెచ్. నాగరాజు, ఎస్టీ విభాగం అధ్యక్షులు విజయ్ నాయక్, వెంకటేష్, నవీన్ కుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు పార్టీ నాయకులు స్వాగతం పలికారు. స్థానికంగా పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

# కూకట్‌పల్లి--వేవ్‌రాక్ మార్గంలో ప్రత్యేక బస్సు మార్గంపై పరిశీలన





**పీక్ వేళల్లో రద్దీ తగ్గించేందుకు ప్రయోగాత్మక పరిశీలన.. బస్సుల రాకపోకలకు వేగం పెంచేలా చర్యలు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (హంస కలంవార్త):**

నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల రద్దీని నియంత్రించడంతో పాటు ప్రజా రవాణా వ్యవస్థను మరింత వేగవంతం చేయాలనే ఉద్దేశంతో అధికారులు ప్రత్యేక చర్యలపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ నుంచి వేవ్‌రాక్ వరకు బస్సుల కోసం ప్రత్యేక మార్గాన్ని ఏర్పాటు చేసే అవకాశాలపై ప్రయోగాత్మక పరిశీలన నిర్వహించారు.కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, జేఎన్‌టీయూ, హైటెక్‌సిటీ, మాదాపూర్, గచ్చిబౌలి మీదుగా ఐటీ సంస్థలు ఉన్న ప్రాంతాలకు ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, విద్యార్థులు, ఇతర ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం రద్దీ సమయాల్లో ఈ మార్గంలో వాహనాల సంఖ్య గణనీయంగా పెరగడంతో ప్రయాణ సమయం ఎక్కువవుతోంది. ఈ పరిస్థితిని తగ్గించి ప్రజా రవాణా వాహనాలు సకాలంలో గమ్యస్థానాలకు చేరేలా ప్రత్యేక బస్సు మార్గం ఏర్పాటు చేసే అంశాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు.రవాణా శాఖ, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థతో గతంలో జరిగిన చర్చలకు కొనసాగింపుగా ఈ ప్రయోగాత్మక పరిశీలన చేపట్టారు. రహదారి పరిస్థితులు, వాహనాల రాకపోకల తీరుతెన్నులు, ప్రస్తుతం ఉన్న రహదారి వెడల్పు, వాహనాల రద్దీ, ప్రయాణ సమయాలు తదితర అంశాలను అధికారులు పరిశీలించారు. ప్రత్యేక బస్సు మార్గాన్ని ఏర్పాటు చేస్తే సాధారణ వాహనాల రాకపోకలపై ఎలాంటి ప్రభావం ఉంటుంది, బస్సులు ఎంత మేరకు వేగంగా ప్రయాణించగలవు అనే అంశాలపైనా అధ్యయనం చేశారు.

తక్కువ నిలుపుదలతో వేగవంతమైన ప్రయాణం

ప్రత్యేక బస్సు మార్గాన్ని ఏర్పాటు చేయడంతో పాటు బస్సులకు అవసరమైన చోట మాత్రమే నిలుపుదల కల్పించి ప్రయాణ సమయాన్ని తగ్గించే అంశాన్ని కూడా అధికారులు పరిశీలించారు. రద్దీ సమయాల్లో బస్సులు సాధారణ వాహనాల మధ్య చిక్కుకోకుండా నిర్దేశిత మార్గంలో సాఫీగా ప్రయాణించే అవకాశం కల్పిస్తే ఎక్కువ మంది ప్రయాణికులను ప్రజా రవాణా వైపు ఆకర్షించవచ్చని అధికారులు భావిస్తున్నారు.ఐటీ సంస్థలకు వెళ్లే ఉద్యోగులు వ్యక్తిగత వాహనాలపై ఆధారపడకుండా బస్సులను ఎక్కువగా వినియోగించేలా ప్రజా రవాణాను సౌకర్యవంతంగా మార్చడం ద్వారా రహదారులపై వ్యక్తిగత వాహనాల సంఖ్యను తగ్గించే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. తద్వారా ఇంధన వినియోగం, ప్రయాణ సమయం, వాహనాల రద్దీ తగ్గే అవకాశాలపైనా పరిశీలన సాగింది.

జేఎన్‌టీయూ--బయోడైవర్సిటీ మార్గంపైనా దృష్టి

ఇదే సమయంలో పీక్ వేళల్లో జేఎన్‌టీయూ నుంచి బయోడైవర్సిటీ ప్రాంతం వరకు ఏర్పడుతున్న తీవ్ర రద్దీని తగ్గించేందుకు తీసుకోవాల్సిన చర్యలపైనా అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ మార్గంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు కలవడం, కార్యాలయ సమయాల్లో ఒక్కసారిగా వాహనాల సంఖ్య పెరగడం వల్ల ఏర్పడుతున్న ఇబ్బందులను పరిశీలించారు.వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడం, అవసరమైన చోట మార్గాల విభజన చేయడం, ప్రజా రవాణా వాహనాలకు సులభంగా ప్రయాణించే అవకాశం కల్పించడం వంటి అంశాలపై సంబంధిత శాఖల అధికారులు చర్చించారు. రహదారి సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూనే సాధారణ వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని పరిశీలించారు.ప్రయోగాత్మక పరిశీలన ద్వారా లభించే వివరాలను విశ్లేషించిన అనంతరం ప్రత్యేక బస్సు మార్గం ఏర్పాటుపై తదుపరి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ మార్గం అమల్లోకి వస్తే కూకట్‌పల్లి నుంచి వేవ్‌రాక్ వరకు ప్రయాణించే ఉద్యోగులు, ఇతర ప్రయాణికులకు ప్రయాణ సమయం తగ్గడంతో పాటు రద్దీ సమయంలో బస్సు సేవలు మరింత సౌకర్యవంతంగా మారే అవకాశం ఉంది.ఈ ప్రయోగాత్మక పరిశీలనలో సైబరాబాద్ ట్రాఫిక్ సంయుక్త పోలీసు కమిషనర్ సున్‌ప్రీత్ సింగ్, ట్రాఫిక్ రెండో విభాగం ఉప పోలీసు కమిషనర్ శేషాద్రిని రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్యనిర్వాహక సంచాలకుడు శ్రీధర్, ఎస్‌సీఎస్‌సీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నావెద్ ఆలమ్ ఖాన్‌తో పాటు సంబంధిత శాఖలకు చెందిన అధికారులు, రహదారి మరియు నగర ప్రణాళిక నిపుణులు పాల్గొన్నారు.

# శివ ఎన్‌క్లేవ్‌లో సమస్యలపై క్షేత్రస్థాయి పరిశీలన







- **పారిశుధ్యం, రహదారులు, విద్యుత్, మురుగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు**

**బోయిన్‌పల్లి: ఓల్డ్ ( సెప్టెంబర్-23 హంస కలంవార్త )**

బోయిన్‌పల్లి డివిజన్ పరిధిలోని శివ ఎన్‌క్లేవ్‌లో నెలకొన్న ప్రజా సమస్యలపై ముద్దం నర్సింహ యాదవ్ క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. కాలనీలో పర్యటించిన ఆయన స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ప్రధానంగా పారిశుధ్యం, రహదారుల పరిస్థితి, విద్యుత్ సౌకర్యాలు, మురుగునీటి కాలువలకు సంబంధించిన సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కాలనీలోని పలు ప్రాంతాల్లో పర్యటించిన ముద్దం నర్సింహ యాదవ్ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించారు. మురుగునీరు సక్రమంగా వెళ్లకపోవడం, కాలువల నిర్వహణ సరిగా లేకపోవడం, పారిశుధ్య సమస్యలు, రహదారుల పరిస్థితి తదితర అంశాలపై స్థానికులు వివరించారు. వర్షాలు కురిసిన సమయంలో మురుగునీరు నిలిచిపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కొన్ని ప్రాంతాల్లో రహదారులు కూడా సరిగా లేకపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. స్థానికుల నుంచి సమస్యలను తెలుసుకున్న ముద్దం నర్సింహ యాదవ్ సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కాలనీలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచడంతో పాటు మురుగునీటి కాలువలను పరిశీలించి అవసరమైన చోట మరమ్మతులు చేపట్టాలని కోరారు. రహదారుల పరిస్థితిని పరిశీలించి ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు లేకుండా అవసరమైన పనులను చేపట్టాలని అధికారులను కోరారు. అలాగే విద్యుత్‌కు సంబంధించిన సమస్యలను గుర్తించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన చర్యలను సమన్వయంతో చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయడం ప్రతి ప్రజాప్రతినిధి, అధికారుల బాధ్యత అని ముద్దం నర్సింహ యాదవ్ పేర్కొన్నారు. స్థానికులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధు గౌడ్, బలవంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సోమేష్, హనుమంత్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల్లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, అన్నదానం







**జగదీశ్వర్ గౌడ్‌తో కలిసి పాల్గొన్న పట్వారీ శశిధర్**

**(సెప్టెంబర్--23 హంస కలంవార్త)**

కూకట్‌పల్లి: ఉమ్మడి ఆల్విన్ కాలనీ 124వ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్‌లో గణేష్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. శ్రీ బాల వినాయక యువజన సంఘం కమిటీ సభ్యులు, కాలనీవాసుల ఆహ్వానం మేరకు నిర్వహించిన ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. జగదీశ్వర్ గౌడ్‌తో కలిసి ఉమ్మడి ఆల్విన్ కాలనీ 124వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్ పాల్గొన్నారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా పీజేఆర్ నగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపానికి జగదీశ్వర్ గౌడ్, పట్వారీ శశిధర్ చేరుకోగానే ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, యువత, కాలనీవాసులు, భక్తులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గణనాథుడిని దర్శించుకున్న వారు ప్రత్యేక పూజల్లో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. వినాయకుని ఆశీస్సులు అందరిపై ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో జగదీశ్వర్ గౌడ్, పట్వారీ శశిధర్ పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ, కాలనీవాసుల సహకారంతో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ఐక్యత, సోదరభావం, పరస్పర సహకారాన్ని బలోపేతం చేసేలా కొనసాగాలని ఆకాంక్షించారు. గణేష్ మండపాల వద్దకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు, స్థానికులు సమన్వయంతో కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా కూడా నిర్వాహకులు, భక్తులు తగిన జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పండుగల సందర్భంగా ప్రజలందరూ పరస్పరం సహకరించుకుంటూ భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. పట్వారీ శశిధర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలని పేర్కొన్నారు. యువత ఉత్సవాల్లో చురుకుగా పాల్గొనడం అభినందనీయమని, భక్తితో పాటు సామాజిక బాధ్యతను కూడా గుర్తుంచుకుని కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. గణనాథుడి ఆశీస్సులతో పీజేఆర్ నగర్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలందరికీ సుఖశాంతులు, సిరిసంపదలు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు క్యాటరింగ్ వాసు, గోపి, శ్రీపాద్, చరణ్, నవీన్, వినయ్, శేషు, శ్రీనివాస్, నర్సింహ, నాగన్న, నాని, మహిళలు, కాలనీవాసులు, యువకులు, భక్తులు, పట్వారీ శశిధర్ అనుచరులు తదితరులు పాల్గొన్నారు.

# మహా గణనాథుని దర్శించుకున్న టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

**మూసాపేట్‌లో ఘన స్వాగతం.. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు**

**(సెప్టెంబర్-23 హంస కలంవార్త)**



కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్‌లో ఏర్పాటు చేసిన మహా గణనాథుని మండపాన్ని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయనకు ఘనంగా, ఆత్మీయంగా స్వాగతం పలికాయి. టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహేష్ కుమార్ గౌడ్‌కు స్వాగతం పలికారు. అనంతరం గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు తూము వేణు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలగాలని ప్రార్థించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్న నేపథ్యంలో పెద్ద సంఖ్యలో భక్తులు గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్నారు. మూసాపేట్‌లో ఏర్పాటు చేసిన మహా గణనాథుని మండపానికి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ రావడంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు గాదె శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను శాలువాతో సత్కరించి ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పారెడ్డి, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, సమన్వయకర్త లక్ష్మయ్య, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. మూసాపేట్‌లో నిర్వహిస్తున్న గణపతి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారని నాయకులు తెలిపారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు.

# జనసేన తెలంగాణ చేరికల కమిటీ కన్వీనర్‌గా ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్

- **పది మంది సభ్యులతో సవరించిన కమిటీ ఏర్పాటు**

**హైదరాబాద్, సెప్టెంబర్-23 (హంస కలంవార్త):**




జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్రంలో పార్టీలోకి చేరికలను సమన్వయం చేసేందుకు ఏర్పాటు చేసిన చేరికల కమిటీకి కన్వీనర్‌గా శ్రీ ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్‌ను నియమించింది. గతంలో ఉన్న కమిటీలో అవసరమైన మార్పులు, చేర్పులు చేపట్టి, మొత్తం పది మంది సభ్యులతో సవరించిన చేరికల కమిటీని ఏర్పాటు చేసినట్లు జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది. సవరించిన కమిటీ కన్వీనర్‌గా ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ పార్టీ బలోపేతానికి సంబంధించిన కార్యక్రమాల్లో కీలక బాధ్యతలు నిర్వహించనున్నారు. వివిధ ప్రాంతాల్లో జనసేన పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్న నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో సమన్వయం చేస్తూ, వారి చేరికలకు సంబంధించిన ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడంలో ఆయన ముఖ్యపాత్ర పోషించనున్నారు. ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ గత శాసనసభ ఎన్నికల్లో కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇచ్చి తన రాజకీయ ఉనికిని చాటుకున్నారు. ఎన్నికల అనంతరం కూడా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారు. గత కొంతకాలంగా ఆయన చేరికల కమిటీలో ముఖ్యమైన బాధ్యతలను నిర్వహిస్తూ, జనసేన పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్న వివిధ వర్గాల నాయకులు, కార్యకర్తలతో సంప్రదింపులు జరుపుతున్నారు. పార్టీ సిద్ధాంతాలు, విధానాలపై ఆసక్తి ఉన్నవారిని సమన్వయం చేస్తూ, వారిని పార్టీలోకి ఆహ్వానించే ప్రక్రియలో భాగస్వామ్యమవుతున్నారు. తాజాగా చేరికల కమిటీని సవరించి ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్‌కు కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించడంతో తెలంగాణలో జనసేన పార్టీ విస్తరణ కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యం లభించనుంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పార్టీకి ప్రజా మద్దతును పెంచడంతో పాటు, కొత్త నాయకులు, కార్యకర్తలను పార్టీలోకి తీసుకురావడంలో చేరికల కమిటీ కీలకంగా వ్యవహరించనుంది. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ, జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ పేర్కొన్నారు.

హంస కలం వార్త

# రాజీవ్ గాంధీ నగర్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**భక్తులను అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన**





(సెప్టెంబర్-23 హంస కలంవార్త)

కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని ఉమ్మడి ఆల్విన్ కాలనీ 124వ డివిజన్ ఎల్లమ్మబండ రాజీవ్ గాంధీ నగర్‌లో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీ సిద్ధి వినాయక యువజన సంఘం సభ్యులు, కాలనీవాసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకలకు ఉమ్మడి ఆల్విన్ కాలనీ 124వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్, ఆల్విన్ కాలనీ 124వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి, విఘ్నేశ్వరుడిని ప్రార్థించి కాలనీవాసులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన

వినాయక మండపం వద్ద పట్వారి శశిధర్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. శ్రీ మానస నృత్య పాఠశాల ఆధ్వర్యంలో ప్రణవి నాయకత్వంలో శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు చిన్నారుల ప్రతిభకు అద్దం పట్టాయి. వినాయకుని సన్నిధిలో చిన్నారులు సంప్రదాయ దుస్తుల్లో నృత్య ప్రదర్శనలు చేయడంతో మండపం వద్ద ఆధ్యాత్మిక, సాంస్కృతిక వాతావరణం నెలకొంది. చిన్నారుల హావభావాలు, నృత్య కదలికలు, లయబద్ధమైన ప్రదర్శన ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. నృత్య ప్రదర్శనను వీక్షించిన కాలనీవాసులు చిన్నారులను అభినందిస్తూ, ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలను మరింతగా ప్రోత్సహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించిన ప్రణవికి నిర్వాహకులు, కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నృత్య ప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులందరినీ అభినందిస్తూ జ్ఞాపికలను అందజేశారు. చిన్నారులను ప్రోత్సహించే విధంగా నిర్వాహకులు తీసుకున్న ఈ నిర్ణయాన్ని తల్లిదండ్రులు, స్థానికులు అభినందించారు. అదేవిధంగా కార్యక్రమానికి హాజరైన డివిజన్ సీనియర్ నాయకులను నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు, చిన్నారుల్లో కళా ప్రతిభను వెలికితీసేలా సాంస్కృతిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, మహిళలు, యువకులు, తల్లిదండ్రులు, భక్తులు, నాయకులు, శ్రీ సిద్ధి వినాయక యువజన సంఘం సభ్యులు, పట్వారి శశిధర్ అనుచరులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తి, సాంస్కృతిక కార్యక్రమాలతో రాజీవ్ గాంధీ నగర్‌లో వినాయక చవితి వేడుకలు సందడిగా సాగాయి.

## సంగారెడ్డిలో 11వ ఆయుర్వేద దినోత్సవం

**ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు**

(సెప్టెంబర్-23 హంస కలంవార్త)




సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్డులో బుధవారం 11వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సంగారెడ్డికి చెందిన ఆయుర్వేద, యునాని, హోమియోపతి వైద్యులు, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, స్థానిక ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకున్నారు. అవసరమైన వారికి వైద్యుల సూచనల మేరకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఆరోగ్య పరిరక్షణలో ఆయుర్వేదం, యునాని, హోమియోపతి వైద్య విధానాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ప్రస్తుత జీవన విధానంలో అనారోగ్య సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యులు సూచించారు. సమతుల్య ఆహారం తీసుకోవడం, పరిశుభ్రత పాటించడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, అవసరమైన సమయంలో వైద్యుల సలహాలు తీసుకోవడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలను నియంత్రించవచ్చని తెలిపారు. ఉచిత వైద్య శిబిరం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన పలువురు ప్రజలు వైద్య సేవలను పొందారు. శిబిరానికి వచ్చిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో పుల్కల్ ప్రభుత్వ ఆసుపత్రి యునాని ఔషధ నిపుణురాలు డి. జ్యోతి, ఆయుర్వేద, యునాని, హోమియోపతి వైద్యులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఖైతాలాపూర్‌లో వీధి దీపాల సమస్యపై బీజేపీ నిరసన

**వెంటనే సమస్య పరిష్కరిస్తామని అధికారుల హామీ**

(సెప్టెంబర్-23 హంస కలంవార్త)





కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఖైతాలాపూర్ డివిజన్ పరిధిలో పలు కాలనీలలో వీధి దీపాలు సక్రమంగా పనిచేయక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఖైతాలాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై స్థానిక ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. డివిజన్ పరిధిలోని అనేక కాలనీలలో వీధి దీపాలు పనిచేయకపోవడంతో రాత్రివేళల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. ప్రస్తుతం గణేష్ నిమజ్జన కార్యక్రమాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రధాన రహదారులు, కాలనీలలో తగినంత వెలుతురు లేక ప్రజలకు మరింత అసౌకర్యం కలుగుతోందని పేర్కొన్నారు. వీధి దీపాలు పనిచేయకపోవడంతో చీకటిని ఆసరాగా చేసుకుని ఆకతాయిలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారికి అవకాశం ఏర్పడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాత్రివేళల్లో విధులు ముగించుకుని ఇళ్లకు వెళ్లే మహిళలు భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. మాదకద్రవ్యాలు సేవించి తిరిగే వ్యక్తుల వల్ల కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు పేర్కొన్నారు. ఈ సమస్యపై ప్రజలు ఇప్పటికే పలుమార్లు అంతర్జాలం ద్వారా ఫిర్యాదులు చేసినప్పటికీ తగిన చర్యలు తీసుకోకపోవడంతోనే నిరసన కార్యక్రమం చేపట్టాల్సి వచ్చిందని నాయకులు తెలిపారు. ప్రజల భద్రతకు సంబంధించిన సమస్యలను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని వడ్డేపల్లి రాజేశ్వరరావు కోరారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేసి వీధి దీపాల సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. నిరసనకు స్పందించిన సంబంధిత అధికారులు వీధి దీపాల మరమ్మతు పనులను వెంటనే చేపట్టి, సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అవసరమైన మరమ్మతు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఖైతాలాపూర్ డివిజన్ నాయకులు ఐలయ్య యాదవ్, కోడిచెర్ల వినోద్, శేఖర్ గుప్తా, పండుగ రేణుక, జీవన్, ఈ. సాయి ప్రసాద్, శ్రీనివాస్ చారి, శివా చారి, వంశీ నేత, నాని, సితారం, అనిత, కృష్ణ, కిరణ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశం నుంచి పూలవర్షం...

**భక్తిశ్రద్ధలతో గణనాథుడికి ఘన వీడ్కోలు**

(సెప్టెంబర్-23 హంస కలంవార్త)







దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేటలో నవరాత్రుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. హనుమాన్ యువజన సంఘం ఆధ్వర్యంలో బౌరంపేట బొడ్రాయి వద్ద నిర్వహించిన గణనాథుడి నిమజ్జనోత్సవ కార్యక్రమం భక్తుల సందడితో ఉత్సాహభరితంగా సాగింది. గణనాథుడి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులు భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆకాశం నుంచి పూలవర్షం కురిపిస్తూ గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలకడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గణపతి నామస్మరణలు, భక్తుల జయజయధ్వానాలతో బౌరంపేట ప్రాంతం మార్మోగింది. నవరాత్రుల పాటు గణనాథుడిని దర్శించుకున్న భక్తులు, చివరి రోజు నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమానికి భారత రాష్ట్ర సమితి శాసనసభా పక్ష విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథులుగా హాజరై గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. గణనాథుడి నిమజ్జనోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించారు. చిన్నారులు, యువత, మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. నవరాత్రుల పాటు గణనాథుడిని భక్తిశ్రద్ధలతో పూజించుకోవడం ఆనందంగా ఉందని, ప్రజలందరి సహకారంతో ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించామని తెలిపారు. విఘ్నాలను తొలగించి ప్రజలందరికీ శాంతి, సుఖసంతోషాలు ప్రసాదించాలని గణనాథుడిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో హనుమాన్ యువజన సంఘం నిర్వాహకులు, భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు సరుగారి ధర్మారెడ్డి, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువకులు, మహిళలు, భక్తులు, బౌరంపేట గ్రామస్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల గణపతి నామస్మరణల మధ్య గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు.

# పిల్లల్లో జింక్ లోపం నష్టాలు...

ప్రతి తల్లిదండ్రులకి వారి పిల్లలే ఒక ప్రపంచంగా భావిస్తూ, వారు పడిన కష్టం వారి పిల్లలు పడకూడదు అంటు,వారికి ఏమి ఇష్టమైతే ఆట వస్తువులు కొనివ్వడం,ఇష్టమైన ఆహారాలను అతిగా ఇవ్వడం, సరైన క్రమశిక్షణలో పెట్టకపోవడం వంటి వాటి వల్ల సమాజానికి ఎంత హాని కలుగుతుందో అంతే మోతాదులో వారి ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని గ్రహించలేకపోతున్నారు. పిల్లలకు పోషకాహార లోపాలలో తలెత్తడం వాళ్ళ వారి ఆరోగ్యం రోజురోజుకి క్షీణిస్తోందని వైద్య నిపుణులు కూడా హెచ్చరిస్తూ ఉన్నారు.మరి ముఖ్యంగా 10 మందిలో 6 మంది పిల్లలు జింక్ లోపాలతో బాధపడుతున్నారని,దాని వల్ల చాలా అనారోగ్యాలు కలుగుతాయని హెచ్చరిస్తున్నారు కూడా. రోగనిరోధక వ్యవస్థ దెబ్బ తినడం. : పిల్లలు తినే ఆహారాల్లో జింకు లోపం వల్ల,రోగాలకు కారణమైన బ్యాక్టీరియా మరియు ఫంగస్ తో సైనికుడిలా పోరాడే రోగనిరోధక వ్యవస్థ దెబ్బతింటుందని చాలా పరిశోదనాల్లో కూడా తేలింది.కావున ఇమ్యూన్ సిస్టమ్ సరిగా పని చేసేందుకు జింక్ అధికంగా ఉన్న గుమ్మడి కాయ,గుమ్మడి గింజలు,బాదాం,పాలు, అరటిపండు వంటి ఆహారాలను అధికంగా ఇవ్వడం అలవాటు చేయండి. బ్లడ్ క్లాటింగ్ అవకపోవడం..: పిల్లలు తరుచూ దెబ్బలు తగిలించుకుంటూనే ఉంటారు.కొంతమందికి బ్లడ్ కొంతసేపు వచ్చి,గాయం దగ్గర బ్లడ్ క్లాట్ అవుతుంది.కానీ జింక్ లోపం కలవారికి బ్లడ్ గడ్డ కట్టకుండా,దారాలంగా రక్తం వస్తూనే ఉంటుంది. రక్తహీనత ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.కావున పిల్లలకు బ్లడ్ క్లాటింగ్ సక్రమంగా జరగాలంటే జింకు ఉన్న ఆహారాలు ఎక్కువగా ఇవ్వడం చాలా అవసరం.



# ఉచిత పథకాలకే పరిమితం కాకుండా ప్రతి విద్యార్థికి నాణ్యమైన ఉచిత విద్య అందించాలి

**నవంబర్ 16, 17 తేదీల్లో సంగారెడ్డిలో ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభలు**

**సీపీఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్**

**జహీరాబాద్, సెప్టెంబర్ 23 (హంస కలంవార్త):**

ప్రభుత్వాలు ఉచిత పథకాలకే పరిమితం కాకుండా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రతి విద్యార్థికి నాణ్యమైన ఉచిత విద్యను అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సీపీఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ డిమాండ్ చేశారు. విద్యను వ్యాపారంగా మార్చే విధానాలకు స్వస్తి పలికి ప్రభుత్వ విద్యాసంస్థలను మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు.జహీరాబాద్ పట్టణంలో నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సయ్యద్ జలాలుద్దీన్ మాట్లాడుతూ విద్య ప్రతి విద్యార్థికి హక్కుగా అందేలా ప్రభుత్వాలు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, చాలాకాలంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, అధ్యాపకుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు.విద్యార్థులకు సకాలంలో అందాల్సిన ఉపకార వేతనాలు, ఫీజు తిరిగి చెల్లింపులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్క విద్యార్థి కూడా ఉన్నత విద్యకు దూరం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యతో పాటు ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, తాగునీరు, మరుగుదొడ్లు, తరగతి గదులు వంటి మౌలిక సదుపాయాలను సమకూర్చాలని సూచించారు.ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజుల వసూళ్లకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని సయ్యద్ జలాలుద్దీన్ అన్నారు. విద్యను లాభాపేక్షతో కూడిన వ్యాపారంగా మార్చకుండా విద్యార్థులు, తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. విద్యారంగంలో మతపరమైన, రాజకీయపరమైన ప్రభావాలకు తావులేకుండా శాస్త్రీయ దృక్పథంతో కూడిన విద్యను అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.విద్యారంగ సమస్యల



పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ నిర్వహిస్తున్న పోరాటాలను ఆయన అభినందించారు. విద్యార్థుల హక్కుల సాధన కోసం మరింత ఐక్యంగా ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాడాలని సూచించారు.

నవంబర్ 16, 17 తేదీల్లో జిల్లా మహాసభలు

అనంతరం సయ్యద్ జలాలుద్దీన్ మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణంలో నవంబర్ 16, 17 తేదీల్లో ఏఐఎస్ఎఫ్ సంగారెడ్డి జిల్లా మహాసభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని విద్యార్థులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల సమస్యలు, విద్యారంగంలో నెలకొన్న పరిస్థితులు, భవిష్యత్ ఉద్యమ కార్యాచరణపై మహాసభల్లో విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఆనంద్, రెహమాన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దత్తు రెడ్డి, జిల్లా నాయకులు అశోక్, ప్రశాంత్, అజమ్, నర్సింహులు, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులనే పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం





**పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత : ఆరెకపూడి గాంధీ**

**(సెప్టెంబర్-23 హంస కలంవార్త)**

మాదాపూర్: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాతృశ్రీనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి నియోజకవర్గం శాసనసభ నియోజకవర్గ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఆరెకపూడి గాంధీ హాజరై తాజా మాజీ కార్పొరేటర్లు జగదీశ్వర్ గౌడ్, నార్నె శ్రీనివాసరావులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుడి అనుగ్రహంతో ప్రతి ఒక్కరి జీవితంలోని సకల విఘ్నాలు తొలగిపోయి, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, విజయాలు చేకూరాలని ఆకాంక్షించారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో శాంతి, సంతోషాలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూనే పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని గాంధీ సూచించారు. పర్యావరణానికి హాని కలిగించని విధంగా మట్టి వినాయక విగ్రహాలను పూజించడం ద్వారా భక్తితో పాటు ప్రకృతి పరిరక్షణకు కూడా ప్రాధాన్యం ఇచ్చినట్లవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠించి పూజించాలని పిలుపునిచ్చారు.రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను చెరువుల్లో నిమజ్జనం చేయడం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని తెలిపారు. చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరులను భవిష్యత్ తరాలకు సురక్షితంగా అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ అనేది ఒక్కరి బాధ్యత కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. పండుగల సందర్భంగా భక్తి, సంప్రదాయాలతో పాటు ప్రకృతి పరిరక్షణకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.వినాయక ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను గాంధీ సూచించారు. వినాయక మండపాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని, రహదారులపై రద్దీ ఏర్పడకుండా రాకపోకలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. మండపాల వద్ద విద్యుత్ సరఫరా, భద్రత, పారిశుధ్యం వంటి అంశాల్లో నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.వినాయక మండపాల నిర్వాహకులు, భక్తులు సమన్వయంతో వ్యవహరిస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పండుగను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకోవాలని గాంధీ సూచించారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ అన్ని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. పండుగ సందర్భంగా ప్రజలంతా పరస్పరం సహకరించుకుని ప్రశాంతమైన వాతావరణాన్ని కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, వినాయక ఉత్సవ నిర్వాహకులు, భక్తులు, అభిమానులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.



## అన్ని రంగాల్లో మహిళలు రాణించేలా కృషి

**ఉచితంగా కుట్టు శిక్షణ అందించి ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు**

**వికాస్ సంస్థ డైరెక్టర్ జి. శుక్లవర్ధన్ రెడ్డి**




**జహీరాబాద్, సెప్టెంబర్ 23 (హంస కలం వార్త):**

మహిళలు అన్ని రంగాల్లో రాణించడంతో పాటు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా వికాస్ సంస్థ ఆధ్వర్యంలో అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నామని సంస్థ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి జి. శుక్లవర్ధన్ రెడ్డి అన్నారు.సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని న్యాల్కల్ మండలం ముంగి, డప్పూర్ గ్రామాల్లో వికాస్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు కుట్టు శిక్షణ తరగతులను శుక్లవర్ధన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి భాస్కర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా శుక్లవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళల్లో ఎంతో ప్రతిభ, ఆసక్తి ఉన్నప్పటికీ సరైన శిక్షణ, ప్రోత్సాహం లేకపోవడం వల్ల అనేక మంది తమ ప్రతిభను పూర్తిస్థాయిలో వినియోగించుకోలేకపోతున్నారని అన్నారు. అలాంటి మహిళలకు అవసరమైన నైపుణ్యాలను ఉచితంగా నేర్పించి, వారు తమ కాళ్లపై తాము నిలబడేలా చేయడమే వికాస్ సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు.కుట్టు శిక్షణతో మహిళలు ఇంటి వద్దనే ఉపాధి పొందే అవకాశం ఉంటుందని, శిక్షణ పూర్తయిన అనంతరం స్వయంగా కుట్టు యంత్రాలను ఏర్పాటు చేసుకుని ఆదాయం సంపాదించుకోవచ్చని చెప్పారు. తద్వారా కుటుంబ ఆర్థిక పరిస్థితికి తోడ్పడటంతో పాటు మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు.మహిళల ఆర్థికాభివృద్ధి కోసం వికాస్ సంస్థ ద్వారా భవిష్యత్తులో కూడా మరిన్ని శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తామని శుక్లవర్ధన్ రెడ్డి తెలిపారు. ఆసక్తి, స్వీయ తపన ఉన్న మహిళలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.మహిళలకు ఉపాధి కల్పించడంతో పాటు వారి నైపుణ్యాలను పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తామని, గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు కూడా ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామాల ప్రజలు, శిక్షణ పొందుతున్న మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మూసాపేట్ కా రాజా ఘన వినాయకుడిని దర్శించుకున్న బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 23 (హంస కలం వార్త):**




కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట్‌లో ప్రతిష్ఠించిన ఘన వినాయకుడిని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బీ-బ్లాక్ అధ్యక్షులు తూము వేణు ఆహ్వానం మేరకు ఆయన మూసాపేట్‌కు విచ్చేసి 'మూసాపేట్ కా రాజా'గా భక్తుల పూజలందుకుంటున్న వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం వినాయక స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. నవరాత్రుల సందర్భంగా గణనాథుడిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో తరలివస్తున్న భక్తులకు నిర్వాహకులు అందిస్తున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.ప్రత్యేక పూజల అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తులు, స్థానిక నాయకులు ఆయనను కలిసి అభినందించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉత్సవ నిర్వాహకులు, స్థానిక ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

హంస కలం వార్త

# 'ఆ రోజు మా జీవితాలనే మార్చేసింది'.. చిరంజీవిపై రామ్‌చరణ్ ఎమోషనల్ పోస్ట్



**సినీ రంగంలో చిరంజీవికి 48 ఏళ్లు పూర్తి**

**తండ్రికి రామ్‌చరణ్ భావోద్వేగ శుభాకాంక్షలు**

**చిరంజీవి ప్రయాణం తమకు స్ఫూర్తి అన్న చరణ్**

**50 ఏళ్ల మైలురాయి కోసం ఎదురుచూస్తున్నానని వెల్లడి**

**'ప్రాణం ఖరీదు'తో 1978లో చిరంజీవి తెరంగేట్రం**

మెగాస్టార్ చిరంజీవి సినీ రంగంలోకి అడుగుపెట్టి 48 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఆయన కుమారుడు, హీరో రామ్‌చరణ్ భావోద్వేగ పోస్ట్ చేశాడు. తండ్రి సినీ ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నాడు. 50 ఏళ్ల మైలురాయిని కలిసి జరుపుకునే రోజు కోసం ఎదురుచూస్తున్నానని చెప్పాడు."నాన్నా.. మీరు సినిమాల్లోకి వచ్చి 48 ఏళ్లు పూర్తయ్యాయి. మా కుటుంబం మొత్తాన్నీ మార్చేసిన ఆ రోజును మేం ఎప్పటికీ గుర్తు చేసుకుంటాం. మీరు చేసిన ప్రతిదానికీ కృతజ్ఞతలు. ఇన్నేళ్లుగా మీపై ప్రేమ చూపిస్తున్న ప్రేక్షకులకు కూడా ధన్యవాదాలు. మీ ప్రయాణం ఎప్పటికీ మాకు స్ఫూర్తే. ఇప్పుడు 50 ఏళ్ల సినీ ప్రస్థానాన్ని జరుపుకొనే రోజు కోసం ఎదురుచూస్తున్నా" అని చరణ్ పేర్కొన్నాడు.చిరంజీవి 1978లో 'ప్రాణం ఖరీదు' సినిమాతో తెరపైకి వచ్చాడు. అప్పటి నుంచి ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించాడు. అగ్ర కథానాయకుడిగా ఎదిగాడు. మెగాస్టార్‌గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. 48 ఏళ్ల ప్రస్థానం పూర్తైన సందర్భంగా చిరంజీవి కూడా అభిమానులకు కృతజ్ఞతలు తెలిపాడు. తనకు అవకాశాలు ఇచ్చిన నిర్మాతలు, కొత్త పాత్రలు చూపించిన దర్శకులు, తోటి నటులు, సాంకేతిక నిపుణులకు ధన్యవాదాలు చెప్పాడు. అయితే విజయాలు, అవార్డుల కంటే అభిమానులు తనపై చూపించిన ప్రేమే ఎంతో గొప్పదని చిరంజీవి అన్నాడు. అభిమానులు తనను కుటుంబ సభ్యుడిగా భావించడం తనకు ఎంతో విలువైన విషయమని చెప్పాడు. వారి ప్రేమ వల్లే 'చిరంజీవి' అనే పేరు తనకు శాశ్వత గుర్తింపుగా మారిందని పేర్కొన్నాడు.

# 'ప్యారడైజ్'.. నిజమైన ప్రేక్షకులకు ఎలాంటి ఇబ్బంది లేదన్న నాని

**ప్యారడైజ్ పై దుష్ప్రచారం.. బెంగళూరు కోర్టు ఉత్తర్వులు**

**నిజమైన రివ్యూలపై కాదన్న హీరో... ఏఐ ఫేక్ పోస్టులపైనే ఇంజంక్షన్ ఆర్డర్స్ అన్న నాని**

**టీజర్ తర్వాత నెగటివ్ ప్రచారంతో కోర్టుకెక్కిన నిర్మాతలు**

**సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల**

తన తాజా చిత్రం 'ది ప్యారడైజ్' విడుదలపై వచ్చిన కోర్టు ఉత్తర్వుల విషయంలో నేచురల్ స్టార్ నాని పూర్తి స్పష్టత ఇచ్చారు. బెంగళూరు కోర్టు ఇచ్చిన ఇంజంక్షన్ ఆర్డర్ కేవలం ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సాయంతో సృష్టించిన ఫేక్ పోస్టులు, బాట్లకు మాత్రమే వర్తిస్తుందని, నిజమైన ప్రేక్షకుల అభిప్రాయాలకు కాదని తేల్చి చెప్పారు. సినిమా చూసి తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా పంచుకునే హక్కు ప్రేక్షకులకు ఎప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు.శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కిన 'ది ప్యారడైజ్' సినిమా టీజర్ విడుదలైనప్పటి నుంచి సోషల్ మీడియాలో కొందరు కావాలనే ఏఐ టెక్నాలజీ ఉపయోగించి నకిలీ, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు పోస్ట్ చేస్తున్నారని నిర్మాతలు ఆరోపించారు. ఈ నేపథ్యంలో, నిర్మాత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్పీ బెంగళూరు సివిల్ అండ్ సెషన్స్ కోర్టును ఆశ్రయించగా, సెప్టెంబర్ 19న న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.ఈ విషయంపై ముంబైలో జరిగిన ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో నాని మాట్లాడుతూ... కొంతమంది డబ్బులు ఇచ్చి బాట్లతో, ఏఐ టెక్నాలజీతో దుష్ప్రచారం చేయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తమ పోరాటం అలాంటి వారిపైనే తప్ప, నిజమైన సినీ ప్రియులపై కాదని ఆయన వివరించారు. సినిమా చూసిన తర్వాత ప్రేక్షకులు తమ విమర్శలను, అభిప్రాయాలను ఎలాంటి భయం లేకుండా చెప్పవచ్చని భరోసా ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా రేపు (సెప్టెంబర్ 24) 'ది ప్యారడైజ్' విడుదల కానుంది. ఇప్పటికే సెప్టెంబర్ 23 రాత్రి పలు నగరాల్లో ప్రత్యేక ప్రీమియర్ షోలు ప్రారంభమయ్యాయి. ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి.



# ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలి





**ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఉమామహేశ్ పిలుపు**

**గండి మైసమ్మ: ( సెప్టెంబర్-23 హంస కలంవార్త )**

గండి మైసమ్మ చౌరస్తా నుంచి వివిధ ప్రాంతాలకు ప్రయాణికులను తరలిస్తూ జీవనం సాగిస్తున్న పలువురు ఆటో కార్మికులు ఏఐటీయూసీ కార్మిక సంఘంలో చేరారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఉమామహేశ్ హాజరై నూతనంగా చేరిన ఆటో కార్మికులకు సభ్యత్వాలను అందజేసి సంఘంలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఉమామహేశ్ మాట్లాడుతూ కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ఏఐటీయూసీ దశాబ్దాలుగా నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వారి హక్కుల పరిరక్షణ కోసం సంఘం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకోవాలంటే వారంతా ఐక్యంగా ఉండి సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆటో కార్మికుల జీవనోపాధికి ఇబ్బందులు కలిగించే సమస్యలను పరిష్కరించడంతో పాటు వారికి అవసరమైన సంక్షేమ చర్యలు చేపట్టాలని కోరారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఆటో కార్మికులు ఐక్యంగా ఉద్యమిస్తే సీపీఐ, ఏఐటీయూసీ తరపున సంపూర్ణ మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు.ఆటో కార్మికులు తమ సమస్యలను వ్యక్తిగతంగా కాకుండా సంఘటితంగా పరిష్కరించుకునేందుకు ముందుకు రావాలని సూచించారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం ఏఐటీయూసీ ఎల్లప్పుడూ కార్మికులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఆటో కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమర్ ఖాన్, జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, జిల్లా నాయకులు నర్సింహులు, సీపీఐ నాయకులు రాములు, బాబు తదితరులు పాల్గొన్నారు. ఆటో కార్మికులకు ఎలాంటి సమస్య ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని వారు తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక ఆటో కార్మికులు ఖలీల్, అఖిల్ అహ్మద్, బాబర్, రాములు, నరసింహాతో పాటు పలువురు పెద్ద సంఖ్యలో ఏఐటీయూసీలో చేరి సభ్యత్వాలు స్వీకరించారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం భవిష్యత్తులో సంఘం ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటామని వారు తెలిపారు.

# ప్రశాంతంగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర నిర్వహించాలి

**భక్తులు, మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించాలి**

**బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి**

**(సెప్టెంబర్-23 హంస కలంవార్త)**

ఈ నెల 25వ తేదీన జరగనున్న గణేష్ నిమజ్జన శోభాయాత్రను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు భక్తులు, గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని బాలానగర్ సహాయ పోలీసు కమిషనర్ పింగిలి నరేష్ రెడ్డి కోరారు. నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.నిమజ్జన శోభాయాత్ర సజావుగా సాగేందుకు సైబరాబాద్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో 200 మందికి పైగా పోలీసు సిబ్బందిని విధుల్లో నియమిస్తున్నట్లు ఏసీపీ తెలిపారు. సైబరాబాద్ పోలీసు శాఖతో పాటు నగరపాలక సంస్థ, హైడ్రా, విద్యుత్ శాఖ, జలమండలి తదితర శాఖల సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటలలోపు శోభాయాత్ర ప్రారంభించాలిగణేష్ మండపాల వద్ద నిర్వహించే అన్నదానాలు, లడ్డూ వేలాలు, ఇతర కార్యక్రమాలను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్యలోనే గణేష్ విగ్రహాల శోభాయాత్రను ప్రారంభించి, ఎలాంటి ఆలస్యం చేయకుండా అధికారులు సూచించిన నిమజ్జన ప్రదేశాలకు చేరుకునేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని కోరారు.మార్గంలో అడ్డంకులు ఉంటే ముందుగానే సమాచారం ఇవ్వాలి గణేష్ విగ్రహాలను తరలించే మార్గంలో విద్యుత్ తీగలు, చెట్ల కొమ్మలు, ఇతర అడ్డంకులు ఉన్నట్లయితే వాటి వివరాలను ముందుగానే పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని అడ్డంకులను తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.న్యాయస్థాన ఆదేశాలు తప్పనిసరిగా పాటించాలినిమజ్జన శోభాయాత్ర సందర్భంగా న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని ఏసీపీ స్పష్టం చేశారు. శబ్దవర్ధక పరికరాల వినియోగంపై ఉన్న నిషేధాన్ని కచ్చితంగా పాటించాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించకుండా చూడాల్సిన బాధ్యత మండపాల నిర్వాహకులపై ఉందని తెలిపారు.వాహనాల సామర్థ్యాన్ని ముందుగానే పరిశీలించాలిగణేష్ విగ్రహాలను తరలించే వాహనాల పరిస్థితిని ముందుగానే పరిశీలించుకోవాలని సూచించారు. వాహనాలు సురక్షితంగా ఉన్నాయా లేదా అన్నది తనిఖీ చేసుకోవడంతో పాటు, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్సు కలిగిన అనుభవజ్ఞులైన డ్రైవర్లనే వాహనాలు నడిపేందుకు అనుమతించాలని తెలిపారు. శోభాయాత్ర సమయంలో వాహనాల వేగంపై కూడా నియంత్రణ పాటించాలని సూచించారు.ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడాలిప్రతి గణేష్ విగ్రహం వెంట బాధ్యత కలిగిన మండప నిర్వాహకులు తప్పనిసరిగా ఉండాలని ఏసీపీ సూచించారు. శోభాయాత్ర సందర్భంగా రహదారులపై వాహనాలను అనవసరంగా నిలిపివేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సాధారణ ప్రజలు, ఇతర వాహనదారులు ఇబ్బందులు పడకుండా ట్రాఫిక్‌కు ఎలాంటి ఆటంకం కలగకుండా నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. నిమజ్జన ప్రదేశాల్లో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లుప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని నిమజ్జన ప్రదేశాల్లో విస్తృతమైన అత్యవసర భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఏసీపీ తెలిపారు. ప్రధాన చెరువులు, సరస్సుల వద్ద ప్రత్యేక శిక్షణ పొందిన ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతున్నట్లు పేర్కొన్నారు. నిమజ్జనం సమయంలో ప్రమాదాలు జరగకుండా పోలీసు సిబ్బంది, సంబంధిత శాఖల సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తారని తెలిపారు.క్రేన్ కింద ఎవరూ నిలబడకూడదువిగ్రహాల నిమజ్జనం సమయంలో క్రేన్ కింద ఎవరూ నిలబడకూడదని ఏసీపీ హెచ్చరించారు. చెరువులు, సరస్సులు, నిమజ్జన ప్రాంతాల్లోకి ఎవరూ నేరుగా దిగకూడదని సూచించారు. నిమజ్జనం సమయంలో పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండేలా నిర్వాహకులు, కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.పూజా సామగ్రి, పూలు, ఇతర వ్యర్థాలను నేరుగా నీటిలో వేయకుండా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రదేశాల్లోనే వేయాలని సూచించారు. నీటి కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు.పోలీసుల సూచనలు పాటించి సహకరించాలిగణేష్ విగ్రహ నిమజ్జనం పూర్తయ్యే వరకు నిమజ్జన ప్రదేశాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది సూచనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి కోరారు. ఈ నెల 25వ తేదీన పెద్ద సంఖ్యలో గణేష్ విగ్రహాలు నిమజ్జనానికి తరలివచ్చే అవకాశం ఉన్నందున భక్తులు సంయమనం పాటిస్తూ, పరస్పర సహకారంతో శాంతియుత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. మత సామరస్యానికి ప్రతీకగా గణేష్ నిమజ్జన శోభాయాత్రను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.




Edited, Printed,Published and Owned by V. Madhusudan chary , Lake view krishna residency.Flat no 102.Road no 4 Jaya nagarNear Ganesh Mandapam Kukatpally Telangana 500072, Printed at NALIVELLI EXPRESS, PUBLISHED FROM HNo1-1A9T-10,Main road, pattikonda kurnool, Andhrapradesh 518380, PRGI TGTEL/26/A3129 Cell.No 9966555449